బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన రెడ్డి సామాజిక వర్గం

నవతెలంగాణ-కోహెడ



బీఆర్‌ఎస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గం రాజీనామా చేస్తున్నట్లు వైస్‌ఎంపీపీ తడకల రాజిరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రెడ్డిల ఆత్మగౌరవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ప్రకటించారని ఇంతలోనె దానికి భిన్నంగా మరోక వర్గానికి కేటాయించడంలో అంతర్యమేమిటని విమర్శిస్తున్నారు. దీంతో మండలంలోని రెడ్డి సామాజిక వర్గాలలో పలు కేటగిరిలలో ఉన్న తమతమ పార్టీ సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే తాము రాజీనామా చేసిన పత్రాలను ఎమ్మెల్యేకు పంపిస్తామని వారు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో ఎమ్మెల్యే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే అన్నారు.

పులిమామిడి రాజు ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌కు తరలిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ-సంగారెడ్డి



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంగం అధ్యక్షులు పులిమామిడి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని దాదాపు 5 నియోజకవర్గాల నుంచి 700 వాహనాల్లో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 60లక్షల మంది ఉన్న ముదిరాజులకు ఏ రాజకీయ పార్టీ ఐతే రాజకీయంగా అవకాశాలు కల్పిస్తుందో వారికి మాత్రమే తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ సభ ద్వారా ముదిరాజుల భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్ ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



ఏఐఎస్‌ఎస్డి రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంమైన జిన్నారంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పదో మహాసభల కరపత్రాన్ని ఆదివారం ఆల్ ఇండియా సమతా సైనిక్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న ఏర్పుల శ్రీనివాస్ బృందం ఆవిష్కరించింది. ఈనెల 15న హైదరాబాద్ నగరంలో స్మార్ట్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో, ఎర్రవల్లి బాలు, జానకంపేట రాజు, ఏర్పుల వినేష్, జిన్నారం రాము, ఎర్రవల్లి ప్రవీణ్, కంది ప్రవీణ్, పోతురాజు శేఖర్, ఈదిగాని మల్లేష్, కాడన నర్సింలు, ఏర్పుల భాస్కర్, ఏర్పుల మల్లేష్, ఏర్పుల వీరేష్, బొమ్మనుకుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గుంతలు పూడిచీన ట్రాఫిక్ కానిస్టేబుల్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో రోడ్లు గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతుండడం గమనించి.. ట్రాఫిక్ కానిస్టేబుల్ మహిపాల్ రెడ్డి మిక్స్ వేసి ఆ గుంతలు పూడ్చారు. విధి నిర్వహణతో పాటు సమాజ సేవలో తన వంతుగా మహిపాల్ ముందుంటూ ఆదర్శంగా నిలిచాడు. దీంతో పట్టణ ప్రజలు మహిపాల్‌ని అభినందించారు.



ఊట్లలో దోభీ ఘాట్ పనులు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన ఊట్ల దోబీ ఘాట్ నిర్మాణ పనులను గ్రామ రజక సంఘం బృందంతో కలిసి కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో దోబిఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి దోబీ ఘాట్ ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఊట సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ రవీందర్,మాజీ సర్పంచులు వెంకట్రామ్ రెడ్డి,గోవింద రాజు, నాయకులు జహంగీర్ రెడ్డి, గంట నంద కుమార్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మొద్దుంపల్లిలో సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ ఆడ బిడ్డకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తునారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కార్యదర్శి మహిళలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని అబ్బెంద పీర్లతాండాకి చెందిన రైతు హరిసింగ్ యొక్క ఎద్దు విద్యుద్ఘాతంతో ఆదివారం మృత్యువాత పడింది. జీవనాధారంగా ఉన్న ఎద్దు ఆకస్మిక మృత్యువాతతో రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. ఫ్యాక్టరీలకు వలస పోవాలన్న, వ్యవసాయం పనులు చేయాలన్నా ఆ ఎద్దుపైనే ఆధారపడి ఉండేవాళ్లమని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తన కుటుంబానికి అండగా నిలవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేస్తున్నాడు.

టికెట్ చెరుకు కే... గెలుపు శ్రీనివాస్ రెడ్డిదే

నవతెలంగాణ-దుబ్బాక



కాంగ్రెస్ సర్కార్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. ఆరు నూరైనా దుబ్బాక కాంగ్రెస్ టికెట్ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికే వస్తుందన్నారు. ఈ సారి దుబ్బాకలో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

బాధిత కుంటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్


మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన తులసి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆదివారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.4వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు సుగుణ, కిషోర్, సీనియర్ నాయకులు ర్యాకం స్వామి, శ్రీను, తదితరులున్నారు.

ఎదురులేని అక్రమ రవాణాదారులు!

- ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక, మట్టి తరలింపు
- ప్రభుత్వ సెలవు రోజున దర్జాగా అక్రమ రవాణా
- నెంబర్ ప్లేట్, లైసెన్స్ లేకున్నా అడిగేవారు, అడ్డుకునేవారు లేకపోవడంతో యథేచ్ఛగా దందా
- పట్టించుకోని పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖాధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి





ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను కొల్లగొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ సెలవు రోజున వాగులను, గుట్టలను తవ్వేస్తూ యథేచ్ఛగా ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అడిగేవారు, అడ్డుకునేవారు లేకపోవడంతో మూడు ట్రాక్టర్లు.. ఆరు ట్రిప్పులుగా ఇసుక, మట్టి దందాను కొనసాగిస్తూ ఎదురులేని రవాణదారులుగా మండలంలో పేరు ప్రఖ్యాతలు గడిస్తున్నారు. అక్రమాలను అరికట్టే అధికారుల కళ్లెదుటే లైసెన్స్, నంబర్ ప్లేట్, అనుమతుల్లేకుండా వాహనాల్లో అక్రమ రవాణా సాగిస్తున్నా.. మా దందాను అడ్డుకునే దమ్ము ఎవరికుందని ఇసుకారులు, మట్టి రవాణదారులు సవాల్ విసిరేలా వ్యవహరించడం అధికార యంత్రాంగ అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తున్నది. రాత్రి పగలు తేడా లేకుండా రహాణాదారులు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రాంతాల్లో ఇసుక నిల్వలు చేస్తున్నారని వినికిడి. తెల్లవారిందంటే చాలు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. అధికారులు నిత్యం రాకపోకలు సాగించే రాజీవ్ రహదారి, మండల ప్రధాన రోడ్డులో అక్రమార్కులు దర్జాగా ఇసుక, మట్టి అక్రమ రవాణా సాగిస్తున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు.

తూతూ మంత్రంగా విధుల నిర్వహణ..

ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న అధికారులు తూతూ మంత్రంగానే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు,రెవెన్యూ,మైనింగ్,రవాణా శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలున్నాయి. మండలంలోని మోయతుమ్మెద వాగు, గుండారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల్లో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిన ఇసుక,మట్టి తవ్వకాలు చేపడుతూ రవాణ సాగిస్తున్న రెవెన్యూ, మైనింగ్ శాఖాధికారులు చర్యలు తీసుకోవడం లేదు. జిల్లాలో మైనింగ్ శాఖ అధికారులు ఉన్నట్టా.. లేనట్టా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చిన రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించడం లేదని బాహాటంగానే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు సమాచారం మేరకు కఠిన చర్యలు చేపట్టాల్సిన అధికారులు నామమాత్రంగా వ్యవహరిస్తూ కేవలం రూ.5 వేల వరకు జరిమాన విధించినట్టు విధించి డీడీ కట్టించుకొని గంటల వ్యవధిలోనే వదిలేస్తుండడం గమనార్హం. దీంతో బయటకు వచ్చిన మరుసటి గంట నుంచే అక్రమ రవాణదారులు తిరిగి ఇసుక దందాను కొనసాగించడంతో అధికారుల కనుసన్నుల్లోనే అక్రమ రవాణ దందా సాగుతోంద నడానికి నిదర్శనంగా నిలుస్తోందని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహన నిబంధనల ప్రకారం ప్రతి వాహానానికి నంబరు ప్లేట్, డ్రైవర్లకు లైసెన్స్ కచ్చితంగా ఉండాల్సి ఉండగా, ఎలాంటి నంబర్ ప్లేట్లు,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లలో ఇసుక అక్రమ వాహానాలను రాంగ్ రూట్లో రోడ్డెక్కిస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రవాణా శాఖాధికారులు ఇప్పటి వరకు చర్యలు చేపట్టి కేసులు నమోదు చేసిన పరిస్థితి లేదు.ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను,ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాల్సిన పోలీసులు వాళ్ల కళ్ళ ఎదుటే జరుగుతున్న ఇసుక దోపిడీని అడ్డుకొలేక పోతున్నారు.నిత్యం పదుల సంఖ్యల ట్రాక్టర్లతో,లారీలతో యథేచ్ఛగా ఇసుకను,మట్టిని తరలిస్తున్నా పట్టించుకునే పరిస్థితులు లేవంటే విధి నిర్వహణలో పోలీసుల వహిస్తున్న నిర్లక్ష్యం అవినీతికి అద్దం పడుతుందనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దోపిడీని అడ్డుకోవాలి..

మోయతుమ్మెద వాగులో కొనసాగుతున్న ఇసుక, గుండారం శివారులోని ప్రభుత్వ భూమిలో మట్టి దోపిడీని అధికారులు అడ్డుకోవాలి.కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా కోట్ల విలువ చేసే ఇసుక, మట్టిని రవాణదారులు దొంగిలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్‌పైనా అధికారులు కేసు నమోదు చేయలేదు.పోలీస్,రెవెన్యూ అధికా రుల సహకారంతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. ఇసుక,మట్టి అక్రమదారులకు సహకరిస్తున్న పోలీస్, రెవెన్యూమైనింగ్ అధికారులపై జిల్లాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

-గుండారం గ్రామస్తుడు

దేశానికి ప్రస్తుతం రాజ్యాంగ ధర్మమే అవసరం



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశానికి ప్రస్తుతం రాజ్యాంగ ధర్మమే అవసరమని.. సనాతనం కాదని.. మనవాదుల కుట్రల నుంచి రాజ్యాంగ రక్షణకు ఉద్యమం తప్ప మరో మార్గం లేదని కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో 'సనాతన వాదమా - రాజ్యాంగమా.. దేశానికి ఏది అవసరం' అని కేవీపీఎస్ 25 ఏండ్ల ప్రస్థానం, సాధించిన విజయాలు, అంశాలపై గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సామాజిక వేత్త అనంతయ్య, న్యాయవాది రామారావు, డీవీఎం సభ్యులు దుర్గ ప్రసాద్‌లు మాట్లాడుతూ.. మూడు వేల ఐదు వందల ఏండ్లుగా సనాతన ధర్మం అసమానతలను సృష్టించిందని.. నిచ్చెన మెట్ల కులాలను ఏర్పరిచి సాటి మనిషిని పశువు కంటే హీనంగా చూపిందన్నారు. సమాజంలో ఉన్న కొంతమందికి మాత్రమే మేలు చేసి.. తొంబై శాతం ప్రజలను విద్యకు, సంపదకు దూరం చేసిందన్నారు. మహిళలకు రక్షణ లేదని భర్త చనిపోతే భర్తతోపాటు మహిళా చనిపోవాలని సతీసహగమనంను కొనసాగించిందన్నారు. సనాతనధర్మం వల్లనే నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి.. శూద్ర కులానికి చెందిన గిరిజన మహిళ అని, విధవరాలు అని రాష్ట్రపతి ముర్మును రానివ్వలేదని ఆరోపించారు. ప్రస్తుత రాజ్యాంగమే లేకపోతే ముర్ము రాష్ట్రపతి అయ్యేదే కాదన్నారు. రాజ్యాంగంతోనే సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అందరికీ చదువు అందరికి ఉపాధి ఉండాలని, అందరికి కూడు గూడు గుడ్డ ఉండాలి, బతికే హక్కు ఉండాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చెపుతుందన్నారు. మూడువేల ఐదువందల సంవత్సరాల సనాతన ధర్మం చేయలేనిది 70 ఏండ్ల భారత రాజ్యాంగంతోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో సనాతన ధర్మంనే అమలు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మనవాదులు కుట్రలు చేస్తున్నారన్నారు. మనువాదుల కుట్రలను తిప్పికొట్టాలని, రాజ్యాంగ రక్షణకు ఉద్యమం తప్ప మరో మార్గం లేదన్నారు. రాజ్యాంగ రక్షణకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. కేవీపీఎస్ చేసే ఐక్య ఉద్యమాలకు అండదండలుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, న్యాయవాది దర్శన్, అంబేద్కర్ స్టడీ ఫోరం అధ్యక్షుడు లక్ష్మయ్య, దళిత సీనియర్ నాయకులు నాగన్న, గౌడిచర్ల నాగరాజు, బస్వరాజు, పోతురాజు పవన్,వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింలు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్,జిల్లా అధ్యక్షుడు మహేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, సీఐటీయూ నాయకులు బాబు రావు, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు శివకుమార్, సహాయ కార్యదర్శి ప్రవీణ్ ,జిల్లా కమిటీ సభ్యులు దాస్,దత్తు, గంగారం, సుమన్, భానుతేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని గజ్వేల్ మండలం జెడ్పీటీసీ పంగ మల్లేశం అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం పిడిచెడు గ్రామానికి చెందిన గద్ద రామయ్య అనారోగ్యంతో చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల దృష్టికి తీసుకుపోయి కుటుంబాన్ని ఆదుకునేలా చూస్తామన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.

ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-చేగుంట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని.. ఇతర పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవొద్దని మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో చేగుంట బస్టాండ్ నుంచి కొండాపూర్ గ్రామ పరిధిలోని సింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు ఆదివారం నిర్వహించిన బైకు ర్యాలీలో యువకులతో కలిసి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన యువగర్జన సభలో ఆయన మాట్లాడుతూ.. తన మొట్ట మొదటి ప్రచారం ఈశాన్యంలో ఉన్న సింగరాయకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలోనే ప్రారంభించామని.. కచ్చితంగా విజయాన్ని సాధిస్తామన్నారు. ప్రతీ కార్యకర్త, యువకులు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పనిచేయాలని ఈ 50 రోజులు ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఇటీవల దుబ్బాక ఉప ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి గద్దె నెక్కిన బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు నియోజకవర్గానికి ఏం చేశారని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలు ఆశీర్వదించి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, చేగుంట మండల నికి ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటిసి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుల్ను మంచి కట్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, స్థానిక సర్పంచ్ దోశల బాల నర్సు, ఎంపీటీసీ గుటం నవీన్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలపై మంత్రి ఆరోపణలు సిగ్గుచేటు

నవతెలంగాణ-తొగుట



కార్మిక సమస్యల కోసం పోరాడుతున్న వారిని పనికిమాలిన సంఘాలంటూ మంత్రి ఆరోపించడం సిగ్గుచేటని సీఐటీయు జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి మండిపడ్డారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం 14వ రోజు ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెకు గోపాల స్వామి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 17 ఏండ్లుగా గ్రామాల్లో సేవ చేస్తున్న ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం హహర్నిశలు కృషి చేస్తున్న కార్మికులకు అండగా ఉంటున్న సంఘాలను పనికిమాలిన సంఘాలంటూ ఆరోపించిన మంత్రికి కార్మికులపై ఉన్న మంచి ఏమిటో తెలిసిందన్నారు. బొగ్గు కార్మికుల కోసం కల్వకుంట్ల కవిత చేస్తుందేమిటి, ఆ సంఘం ఎలా మంచిదని ప్రశ్నించారు. ప్రజాసేవ చేస్తున్న కార్మికులు కనీస వేతనం రూ.18 వేలు కావాలని అడగటంలో తప్పేముందన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించేవరకు వారికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి వీడాలన్నారు. ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్సడ్ వేతనం, పీఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్, ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు సునంద, భాగ్యలక్ష్మి, యాదమ్మ,పద్మ, రాజకల, ప్రావీన, కనకవ్వ, నసీమ బేగం,సజీధ బేగం, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవనానికి కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు

- నిర్మాణాలను తొలగించాలంటూ గ్రామస్తుల ఆందోళన
- ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కబ్జాదారు

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో మహిళా సమైఖ్య భవనం నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అక్రమ నిర్మాణాన్ని మహిళా మండలి సభ్యులంతా కలసి కూల్చేశారు. దీంతో కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన మహిళ మనస్తవానికి గురై తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించి.. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గ్రామస్తులు, స్థానికులు, మహిళలు తెలిపిన వివరాల ప్రకారం.. తమ గ్రామంలో మహిళా భవనం లేక గత కొన్నేండ్ల నుంచి మహిళలు పడుతున్న ఇబ్బందులను ఇటీవల మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మహిళా భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేశారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిలో మహిళా భవన నిర్మాణానికి గ్రామ పంచాయతీ గత మార్చి నెలలో కొంత స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానం చేసింది. అయితే మహిళ భవనానికి చెందిన స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి.. నిర్మాణాలు చేపట్టారు. ఇది సరికాదని సెక్రెటరీ, గ్రామ ప్రజలంతా తెలిపిన పట్టించుకోకుండా సొంత నిర్మాణాలు చేపట్టారు. దీంతో గ్రామస్తులంతా నిర్మాణాలు కూల్చడంతో.. నిర్మాణాలు చేపట్టిన కుటుంబ సభ్యులు ఆగ్రహానికిగురైనట్టు స్థానికులు వివరించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని మహిళ సమైక్య భవనం కొరకు కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని వారు కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన శ్రీకాంత్‌రెడ్డిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వట్‌పల్లి మండలం ఉసిరికేపల్లి గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన అగ్రకుల దురహంకారి, దుండగుడు ముంగే శ్రీకాంత్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు పోతురాజు పవన్, సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు బసవరాజులు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించడం అంటే దేశాన్ని అవమానించినట్టే అన్నారు. దేశాన్ని అవమానించిన దుర్మార్గులను దేశద్రోహులుగా గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వెంటనే ముంగే శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, దాసు, దత్తు, శ్రీహరి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు బాలరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, ఎం.పవన్, ఎం.ప్రమోద్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయిల్ ఫామ్ తోటను సందర్శించనున్న శాస్త్రజ్ఞులు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని రైతు వేదిక శివారులో రైతు శనిగరం మల్లేశం సాగుచేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను సోమవారం ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫామ్ రీసెర్చ్ సైన్టిస్ట్ డాక్టర్ బి.ఎన్ రావు,హెచ్.ఓ.పండరి సందర్శించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండీ.అఫ్రోజ్ ఆదివారం తెలిపారు. మండలంలో ఆయిల్ సాగు చేసే రైతులు ఉదయం 9 గంటలకు రావాలని ఆయన కోరారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-పుల్కల్



మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని.. మైనార్టీలకు కావాల్సిన పలు రకాల సంక్షేమ పథకాలతో పాటు కమ్యూనిటీ హాళ్లు నిర్మించి వారి అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ముద్దాయి పేట గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న మైనార్టీల కమ్యూనిటీ హాల్‌కు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీలను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ప్రతీ గ్రామంలో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక స్మశాన వాటికలు, ఈద్గాలు, నూతన ప్రార్థనా మందిరాలు నిర్మించి ఇస్తున్నదన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్ భాష, సలీం పాషా, మక్బూల్ పాషా, కిజర్ పాషా, జాకీర్ పాషా, పాషా పటేల్, మానయ్య, బాగయ్య, బిక్షపతి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం కోసం ఆమరణ నిరాహార దీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియంతోపాటు 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటును కోరుతూ నేడు ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్టు మంజీరా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మానయ్య విట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాకేంద్రంలో సుమారు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఎస్సి, ఎస్టి, బీసి, మైనార్టీ హాస్టళ్లు ఉన్నప్పటికీ నేటికీ క్రీడలపరంగా లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదన్నారు. పూర్వపు మెదక్ జిల్లా కేంద్రం అయిన సంగారెడ్డిలో వివిధ స్పోర్ట్స్ అకాడమీలు ఉన్నందున ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వారి ప్రతిభను చాటారన్నారు. కాలక్రమేణా ఆ స్పోర్ట్స్ అకాడమీలను ఇంకొక ప్రదేశాలకు తరలించి జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాబట్టి జిల్లా కేంద్రంలో ఒక ఇండోర్ స్టేడియం, 400 మీ. రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే జిల్లాలోని యువతకు, క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్టు తెలిపారు. క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బీఆర్ఎస్‌లో యువతకు పెద్ద పీట



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి వందనపురి కాలనీలకు చెందిన యువత బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు ఏనుగు నందివర్ధన్ రెడ్డిల నాయకత్వంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంకిత్ కుమార్, నిఖిల్ యాదవ్, సన్నీ బాబు, వంశీ, సాయి కిరణ్, సిద్ధు, కమల్, కార్తీక్, అవినాష్, మల్లారెడ్డి, గణేష్, శివ, రుత్విక్, తదితరులు పాల్గొన్నారు.



రూ.60 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 32వ వార్డులో కౌన్సిలర్ రామప్ప అధ్వర్యంలో రూ.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు చింతా ప్రభాకర్ ఆదివారం భూమి పూజ చేశారు. ముందుగా వార్డు సభ్యులు చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, చింతా ప్రభాకర్, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లతా విజేందర్ రెడ్డిలకు వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్, వైద్యనాథ్, బత్తుల శ్రీనివాస్ , లాడే మల్లేశం ,మందుల వరలక్ష్మి , బస్వారెడ్డి, వాసుదేవ రెడ్డి, బక్కప్ప యువ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీ కమ్యూనిటీ భవనాలకు భూమిపూజ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని నమ్లిమెట్ గ్రామ పంచాయతీ గుండు తాండా, దుబ్బతాండాల్లో రూ.5లక్షల నిధులతో నిర్మించనున్న ఎస్టీ కమ్యూనిటీ భవనాలకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని.. మళ్లీ అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామ సర్పంచ విట్టమ్మ సత్యపల్ రెడ్డి సన్మానించారు. ఈ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, తాండావాసులు పాల్గొన్నారు.




ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు స్థానిక క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎంఆర్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు చింతా సాయినాథ్ ఆదివారం పంపిణీ చేశారు. అలాగే మండలంలోని 15 గ్రామాల్లో డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిల మల్లన్న, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, చౌదరి ప్రకాష్, గుండు రవి, కో ఆప్షన్ మెంబర్ కలీం పటేల్, నాయకులు మోబిన్, నసీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



నవతెలంగాణ-గుమ్మడిదల

స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధుల సహకారంతో గుమ్మడిదల గ్రామంలోని ప్రతీ నిరుపేద కుటుంబానికి ఓ సొంతింటిని నిర్మించడ మే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు సర్పంచ్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సీపీఐ ఎమ్మెల్యే కీర్తిశేషులు చిలుముల విట్టల్ రెడ్డి హయాంలోనే గుమ్మడిదల గ్రామంలో నిరుపేదలకు ఇళ్లను ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటినుంచి వివిధ ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలను ఇవ్వలేకపోయారన్నారు. కాగా త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వబోతున్నట్టు తెలిపారు.



జంతర్‌మంతర్ వద్ద మహాధర్నాలో సంగారెడ్డి పీడీఎస్‌యూ నాయకులు

నవ తెలంగాణ-సంగారెడ్డి

నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని, విద్యా కార్పొరేటీకరణ, కాషాయీకరణను నిరసిస్తూ.. శాశ్వత గౌరవప్రదమైన ఉపాధి అవకాశాల కోసం పోరాడుదాం అని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆదివారం జరిగిన మహాధర్నాలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం. సురేష్, జి.నరసింహారెడ్డిలు మాట్లాడుతూ.. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్. జిల్లా నాయకులు అర్జున్, మల్లేశ్వరి, శైలజ, శివ, డివిజన్ నాయకులు సమీ, సిద్దేశ్వర్, ఆనంద్, కుమార్, శ్రీనిధి, వందన, సంధ్య, ఆకాష్ ,ప్రవీణ, కోటేశ్వరరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



మంత్రి హామీని నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం శనివారం జహీరాబాద్ పర్యటనలో భాగంగా మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం ఇవ్వగా.. సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని.. ఆ హామీని తప్పకుండా నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. ఆశా వర్కర్ల శ్రమను గుర్తించి.. వారికి పనికి తగిన వేతనమివ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శులు శశిరేఖ, శశికళ నాయకులు నందమ్మ లక్ష్మీ నిర్మల తదితరులు ఉన్నారు.

రాజకీయాల్లో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సర్పంచ్ బాలమణి రవిశంకర్

నవతెలంగాణ-జోగిపేట

రాజకీయాల్లో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని, అల్మాయిపేట సర్పంచ్ బాలమణి రవిశంకర్ అందుకు నిదర్శనమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామ సర్పంచ్ బాలమణి రవిశంకర్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళలు గ్రామ బీఆర్ఎస్ నేత తెనుగు రాజన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణవైపు చూస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతుండడంతో సీఎం కేసీఆర్



నాయకత్వం కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నవిధంగా తయారైందన్నారు. సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో కమ్యూనిటీ భవనాలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచితం స్థానం కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు సర్పంచ్,వార్డు సభ్యులు బిక్షపతి, వీరేశంతో పాటు అబిబ్ అలీ,ఇమ్రాన్, బుచ్చయ్య, దేవయ్య మహేష్, పెంటయ్య, రాజులు తెలిపారు. కార్యక్రమంలో



టీఎస్‌టిపిసి చైర్మెన్ మఠం బిక్షపతి,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, డిసీసీబి మాజీ వైస్ చైర్మెన్, జైపాల్‌రెడ్డి, జోగిపేట ఏయంసీ చైర్మెన్ పల్లె సంజీవయ్య,పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి,ఎంపీపీ బాలయ్య,వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెనుగు గంగాధర్, తెనుగు రాజన్న, బీఆర్ఎస్ నాయకులు లింగన్న, విజయ్,జహంగీర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోసానిపేట కాంగ్రెస్ ఎంపీటీసీ ఉమారాణి సురేందర్‌లు కాంగ్రెసను వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



బీఆర్ఎస్‌లోకి భారీ వలసలు..

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండలం నుంచి గత 15 రోజుల వ్యవధిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఇప్పటివరకు సుమారు 800 మంది గులాబీ కండువాలు కప్పుకున్నారని పార్టీ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ తెలిపారు. చౌటకూర్ మండలం లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌తోపాటు ఇతర నాయకులు భారీ సంఖ్యలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ కమిషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, పుల్కల్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లె సంజీవయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నవసమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ రంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పీఆర్టీయూ సంఘం భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని అతి త్వరలో కేటాయించబోతున్నట్లు హామీ ఇచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పీఆర్టీయు జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మణ్, కమలాకర్, రవీందర్, ప్రభు, మానయ్య, మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన ఉద్యోగులకు కురుమ సంఘం ఆధ్వర్యంలో జైపాల్ కురుమ అధ్యక్షతన ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, డీఎస్పీ వెంకట్ రెడ్డి హాజరై నూతన ఉద్యోగస్తులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమే అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా 12 మంది ఎస్ఐలుగా నియమితులయ్యారన్నారు. అదే పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారందరూ మరింత పై స్థాయికి వెళ్లే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. 45 మందిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నార్సిహ్మా రెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యపల్ రెడ్డి.కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మల్గొండ, గోపాల్ చాంద్ ఖాన్ పల్లి, సర్పంచ్ పండరి, లోండే నర్సింలు, జైపాల్, భీమన్న , పుల్గొండ తదితరులు పాల్గొన్నారు..

ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నూతన ఉద్యోగులకు సన్మానం

నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఎల్ హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నూతన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ హాజరై నూతన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, అంబేద్కర్ భవన అధ్యక్షులు భీమ్ సేన నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ,వినోద్, ఉపాధ్యక్షులు రవి, శివాజీ, హరిలాల్, సంజీవ్, రమేష్, నగేష్ రాజు రాథోడ్, వినోద్, సురేష్ బాబు,రమేష్ ఉన్నారు.

ప్రసూతి సెలవుల జీ.వోను వెంటనే అమలు చేయాలి







నవతెలంగాణ-గుమ్మడిదల

ఆశా కార్యకర్తలకు ప్రసూతి సెలవుల సర్క్యులర్‌ను వెంటనే అమలు చేయాలని, ప్రమాద బీమా ఐదు లక్షలతో పాటు హెల్త్ కార్డు కూడా ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పలువురు సీనియర్ ప్రజాప్రజాప్రతినిధుల సహకారంతో ఆదివారం ఆశా వర్కర్లు వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారికి రూ.18 వేలతో పాటు.. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కాగా వంటావార్పు కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు,పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

సదాశివపేట : నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం ఆశాలు ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గత 17 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాల న్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ శశికళ, స్వప్న, స్వరూప, మాధవి, శోభ, యాదమ్మ, శ్రీ వాణి, వాణి, రాణి తదితరులు పాల్గొన్నారు..

నారాయణఖేడ్‌రూరల్ : ఆశా వర్కర్లకు రూ.18,000 వేతనమివ్వాలని సీఐటీయూ ఆశా వర్కర్లు భారతి, లక్ష్మీ, సాయవ్వ, సుజాత, తులసి, రేష్మ బేగం, కవిత డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం నిరసనలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు.

కార్మికులందరికీ బోనస్ చెల్లించాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం, జిన్నారం

కార్మికులందరికీ దసరాకు ముందే బోనస్ చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. కాజిపల్లి పారిశ్రామిక వాడలో సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. దసరాకు ముందే అన్ని పరిశ్రమల్లో పర్మనెంట్, కాంటాక్ట్, క్యాజువల్ కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బోనస్ చెల్లించకపోతే ఆయా పరిశ్రమల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లి, గడ్డపోతారం ప్రాంతాలలో అనేక పరిశ్రమల్లో కార్మికులకు బోనస్ చెల్లించకపోవడాన్ని.. ఆయన తప్పుపట్టారు. కార్మికులతో పని చేయించుకుని కోట్లు గడించడం తప్పా.. చట్టప్రకారం బోనస్ చెల్లించడం లేదన్నారు. అన్ని పరిశ్రమల్లో కార్మికులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీధర్ రావు, భాస్కర్ రెడ్డి, శేఖర్, రవి, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్, బీఎస్పీని వీడి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లు నాగమణి, సుబ్బారావు, బీఎస్పీ పార్టీకి చెందిన సంగీత, మల్లేశంలు తమ పార్టీలను వీడి.. యువ నాయకుడు కార్తీక్ ఆధ్వర్యంలో ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అనేకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, యువత అధ్యక్షుడు ఆనంద్,నాయకులు నగేష్, కుమార్, లక్ష్మణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనతోనే శాస్త్రీయ దృక్పథం వృద్ధి



నవతెలంగాణ-జహీరాబాద్

క్షేత్రస్థాయి పరిశీలనతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. జహీరాబాద్ మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థినులు రావేప్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పీఆర్ఏ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో గ్రామం యొక్క కాలక్రమేన పట్టిక, సమస్యల చెట్టు, చపాతి చిత్రం, పై చార్ట్ రైతుల యొక్క శాతం, మట్టి యొక్క శాతం వంటివి తెలిపారు. గ్రామంలో ఉండే సౌకర్యాలు గ్రామస్తులకు, రైతులకు తెలియజేయడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని ఉద్యాన కళాశాల విద్యార్థులకు మంచి సూచనలు సలహాలు అందించి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థినులు అక్షయ, దీక్షిత, మౌనిక, మనస్విని, లీల, లిమ్రా, షగోఫ, అఖిల, ఆర్తి, కావ్య, మేఘన తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రూ.21 వేల వేతనం చెల్లించాలి







నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మున్సిపల్ కార్మికులకు 21 వేల రూపాయలు వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలోని బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ మున్సిపల్‌లలో దాదాపు 2వేల మంది మున్సిపల్ కార్మికులు వున్నారన్నారు. వారందరూ గత 20, 25 ఏండ్లుగా పని చేస్తున్నారని.. వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా తెలంగాణలోనూ రూ.21 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే నెల నుంచి అమలవుతున్న వేయి రూపాయల వేతనాన్ని అన్ని కేటగిరీల్లో ఉన్న కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రేపు జరిగే చర్చలను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో రేపటి నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సురేందర్ రెడ్డి, ముత్యాలు, సుజాత, గొట్టయ్య, జీతయ్య,నర్సింగ్ రావు, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

సదాశివపేట : మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.21,000 వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు లను చిన్న చూపు చూస్తున్నదన్నారు. పట్టణంలో ప్రజలందరికీ ఎలాంటి రోగాలు రాకుండా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులకు జీతాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చౌదరి, మనీష్, నగేష్, రవికుమార్, రాజు, నర్సింలు, శ్రీనివాస్, పాపయ్య, బాలరాజ్, రుక్కమ్మ, మమత, మొగులమ్మ పాల్గొన్నారు.

సంగారెడ్డి : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రేపటి నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యం.యాదగిరి అన్నారు. స్థానిక సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మున్సిపల్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోతే రాను ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈఎస్, ఐపీఎఫ్ సరిగా పనిచేయక అనేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా.. మున్సిపల్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి రూ.21వేల కనీస వేతనమివ్వాలన్నారు. నాలుగు నెలల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, వాహనాల మరమ్మత్తులు చేయించాలన్నారు. నేడు హైదరాబాదులో సిడిఎంఏతో జరిగే చర్చల కార్యక్రమంలో కార్మికుల ముఖ్యమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, అంగీకరించి కార్మికులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రేపటి నుంచి పూర్తిస్థాయి సమ్మెలోకి పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మీ, రజిత, వీరమని, సంగీత, నర్సమ్మ, సునీత, రాజేష్, నర్సింలు, రాజు, యాదగిరి, లక్ష్మీనారాయణ, నర్సింలు, సురేష్ పాల్గొన్నారు.



మహాసభకు తరలిన ముదిరాజ్ శ్రేణులు

నవతెలంగాణ-జిన్నారం

పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన ముదిరాజ్‌ల మహాసభకు మండల కేంద్రమైన జిన్నారం నుంచి మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ, రమేష్, మున్ని శ్రీనివాస్, మున్ని నర్సింలు, వీరస్వామి, శంకర్, సుదర్శన్, శేఖర్, సత్యనారాయణ, ఈశ్వరయ్య, వెంకటేశ్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : వట్‌పల్లి, అల్లాదుర్గ్, టేక్మాల్ తదితర మండలాల నుంచి ముదిరాజులు జోగిపేటకు చేరుకొని అందరూ ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకున్న వాహనాలలో పెద్ద తెత్తున తరలివెళ్లారు. ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంచార్జీ డిబి నాగ భూషణం మాట్లాడుతూ.. జనాభా ప్రతిపాదికన అన్నిరాజకీయ పార్టీలు ముదిరాజులకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరేశం, శ్రీనివాస్,లక్ష్మన్, శివయ్య తదితరులు తరలివెళ్లారు.



కే వెంకటాపూర్‌లో క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ అనిల్ కుమార్ చేతుల మీదుగా క్రీడా సామాగ్రి లను గ్రామ యువకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ క్రీడల పట్ల యువతను ప్రోత్సహిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, వార్డు మెంబర్లు అక్కల రాజు, కాస ఆంజనేయులు, ఎల్లా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, నందు, మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, పెంటయ్య, మాజీ ఎంపీటీసీ రాజలింగం గౌడ్, సొసైటీ డైరెక్టర్ సోమన్న గారి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల వంటావార్పు



నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు గత 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో ఆదివారం మండల కేంద్రమైన శివంపేటలో సమ్మె చేస్తున్న స్థలం వద్ద ఆశ వర్కర్లు వంటావార్పు కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఆశ వర్కర్లు ఉన్నారు.

సహకార పరపతి సంఘం కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయ భవనాన్ని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందన్నారు. రైతుల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని, సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు అండగా నిరుస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మకరాజుపేట గ్రామంలో బస్టాండు, సబ్ స్టేషన్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ,వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచ్, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా దాబాలలో మద్యం

- మద్యం తాగిన మత్తులో అల్లర్లు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు.



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఓ ధాబాలో జోరుగా మద్యం సిట్టింగులు ఏర్పాట్లు చేస్తు అల్లర్లకు దాబా యజమానులు కారకులవు తున్నారు. దాబాలలో ఎలాంటి మద్యం సే వించరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్ప టికీ నిజాంపేట మం డల కేంద్రంలోని ఓ ధాబాలో మద్యం సేవిస్తూ రోజు అల్లర్లు జరుగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇదేవిధంగా కొనసాగితే శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. దాబాలలో మద్యం సేవించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ రామాయంపేట ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణ వినిపిస్తున్నాయి. దాబాలలో మద్యం సిట్టింగులు బంద్ చేసినట్లయితే శాంతి భద్రతలు కాపాడిన వారవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిట్టింగులను ప్రోత్సహిస్తున్న ధాబా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని ధాబాలలో సిట్టింగులు చేసినట్లయితే, మద్యం సేవించినట్లయితే కేసులు నమోదు చేస్తామని, దాబా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దాబాలపై చర్యలు తీసుకోని ఎడల ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని పలువురు హెచ్చరిస్తున్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ గంగాల రమేష్



నవతెలంగాణ-నర్సాపూర్ : జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి గంగాల రమేష్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివారం మెదక్ జిల్లా పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి రమేష్ హాజరై జిల్లా సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి మెదక్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, ప్రాంతీయ క్రీడా కోఆర్డినేటర్ శ్రీమతి సుజాత, ఉపాధ్యాయులు రాజు, యాసీన్, రేవంత్ పాల్గొన్నారు.

జర్నలిస్టు చండీ ప్రసాద్ గౌడ్‌కు జాతీయ పురస్కార అవార్డు



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు చండి ప్రసాద్ గౌడ్‌ను, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికిగాను జాతీయ పురస్కార అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఆదివారం హైదరాబాదులోని చిక్కడపల్లిలో ఉన్న త్యాగరాయ గానసభలో మాజీ శాసన మండల స్పీకర్ మధుసూదనా చారి చేతుల మీదుగా చండి ప్రసాద్ గౌడ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చండీ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తాను మీడియా రంగంలో అందించిన సేవలను గుర్తించి నార్త్ ఢిల్లీ కల్చరల్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కార అవార్డును అందజేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందని మునుముందు మీడియా రంగంలో మంచి సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్సాపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బు బాయ్, సమాజ సేవకురాలు ముక్తాబాయ్ తదితరులు ఉన్నారు.

నకిలీ మందులతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

నకిలీ మందుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సదాశివపేట మండలం అంకెన్‌పల్లి గ్రామానికి చెందిన మన్నే చంద్రయ్య సర్వే నంబర్ 29లో గల భూమిలో పత్తి పంటను ఆదివారం ఆయన పరిశీలించారు. పత్తి పంట కాపాడుకోవడానికి ఆర్ హెచ్ ఐ ఎన్ ఓ అనే మందు సదాశివపేట పట్టణంలోని ఓ మందుల షాపులో నుంచి కొనుగోలు చేశారని పృథ్వీరాజ్ తెలిపారు. మందు పిచికారి చేసిన రెండు రోజులకే పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. పంటకు నష్టం రూ.50 వేల వరకు జరిగిందన్నారు. డీలర్‌పై చర్యలు తీసుకొని రైతుకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, జలీల్, బసవరాజ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె షురూ





నవతెలంగాణ-మెదక్

తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమ్మెలో సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బసవరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసిన తర్వాత ప్రభుత్వానికి, పురపాలక శాఖ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి, మున్సిపల్ డైరెక్టర్‌కు గత 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయకుండా, మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు తప్పని పరిస్థితులలో మాత్రమే మున్సిపల్ కార్మికులు సమ్మె బాట చేపడుతున్నారన్నారు. కార్మికులు సమ్మెలోకి వెళ్లడమంటే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమన్నారు. పర్మినెంట్ చేయడంలోనూ, సమస్యలు పరిష్కరించడంలోనూ ప్రభుత్వము పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసే వరకు ఈ పోరాటం తప్పదన్నారు. ఎంతో దయనీయ స్థితిలో ఉన్నటువంటి మున్సిపల్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం వారికి చాలీచాలని వేతనాలు ఇస్తుందన్నారు. తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పట్టణ ప్రజలకు చెత్త లేకుండా రోడ్లను పరిశుభ్రంగా చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యలను అపరిశుభ్రత నుంచి కాపాడుతున్నామన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనికి సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి 'సఫాయి అన్నకు సలాం' అన్న మాటను మర్చిపోయారా అని గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదన్నారు. మొదటి పిఆర్సి లో ఉన్నటువంటి బకాయిలు, నాలుగు నెలల ఏరియర్స్ కార్మికులకు రావాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గుర్తింపు కార్డులు కావాలన్నా, సబ్బులు, నూనెలు డ్రస్సులు, ఇవ్వాలన్నా పాలకవర్గం, చైర్ పర్సన్‌ల దృష్టికి స్థానికంగా ఉన్నా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఇవ్వడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించి, మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు ఉంటాయని, కానీ మున్సిపల్ కార్మికులకు రావాల్సిన బకాయిలు, కార్మికుల సంక్షేమం కోసం మాత్రం ఒక్క రూపాయి మున్సిపాలిటీ నిధుల నుండి ఖర్చు చేయడం లేదన్నారు. 10 సంవత్సరాల లోపల దాదాపు 20 మంది కార్మికుల చనిపోతే ఈపీఎఫ్ ఇయస్ఐ నుండి కార్మికులకు, వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కార్మికులందరికీ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. నాగరాజు, గోపాల్, పద్మారావు, ప్రశాంత్, రాజశేఖర్, శంకర్, తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రెండు పడకల ఇండ్ల సర్టిఫికెట్ల పంపిణీ



- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

ఎన్నికల సమయంలో నిరుపేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్ రెండు పడక గదులు నిర్మించి ఇస్తున్నారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామంలో నిరుపేదలు 50 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్టిఫికెట్లను బతుకమ్మ చీరలు స్థానిక సర్పంచి వంచ భాగ్యలక్ష్మి భూపాల్ రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీ ఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినా అనంతరం సబ్బండ వర్గాలను ఆదుకుంటున్నారన్నారు. క్రిస్టియన్లకు ముస్లింలకు సబ్బండ వర్గాలకు పండుగలకు చేయూతనిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. దళిత బంధు బిసి బంధు పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా అభివృ ద్ధి చెందేందుకు చేయూతనిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రా న్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు ఈ కార్య క్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఎంపిటిసి మోహన్ రెడ్డి మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్





నవతెలంగాణ-నార్సింగి

ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ను ఆదరించాలని నార్సింగి జడ్పీటీసీ బానాపురం కృష్ణారెడ్డి కోరారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలంలోని నర్సంపల్లి, పెద్ద తండా, వల్లూరు, భీంరావు పల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రజా సమస్యలు తీర్చడంలో ఎల్లవేళలా ముందున్నారన్నారు. ప్రజలకు ఏలాంటి ఆపద వాటిల్లినా, సమస్యలు ఎదురైనా ఎంపీ స్వయంగా వెళ్లి పరిష్కరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్పీటీసీ కోరారు. సీఎం కేసీఆర్ మెదక్ పర్యటనలో ప్రతి గ్రామ పంచాయతీకి మంజూరు చేసిన రూ.15 లక్షల తో పాటు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ లాడ్స్ నిధులను కలిపి నూతనంగా గ్రామాలలో కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నర్సంపల్లి లో పంచాయతీ భవన నిర్మాణం పనులు, మురికి కాలువ నిర్మాణం, మూడు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. పెద్ద తండాలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, కమ్యూనిటీ హాలు, స్కూలు వద్ద అంగన్వాడీ భవన నిర్మాణానికి, కమ్యూనిటీ హాలు, స్కూలు వద్ద కిచెన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. భీంరావు పల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, గ్రామ పంచాయతీ భవనం, మున్నూరు కాపు సంఘం, బీసీ సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వల్లూరులో మూడు కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాబు, సర్పంచులు చత్రియా నాయక్, భారతమ్మ సత్యం, అనందాస్ మహేశ్వరి, కాపు ఎల్లమ్మ, చిందం రవీందర్, పెద్ద తాండా పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మిరెడ్డి
- డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతం కోసం రైతంగానికి మరింత చేరువయ్యేందుకు రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలు వెల్దుర్తి పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఆదివారం మండల పరిధిలో శెట్టిపల్లి, దామరంచ, బండ పోసాని పల్లి. వెల్దుర్తిలో పీఏసీఎస్ ద్వారా గోదాములు డీసీసీబీ రైతు దుకాణ సముదాయాలను నాబార్డ్ నిధులతో నిర్మించబడిన భవనాలను ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రైతంగం సుఖ సంతోషాలతో ఉంటున్నారన్నారు. చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర ను అందిస్తున్నామన్నారు. డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార సంఘాలు బలోపేతం చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి. జెడ్పిటిసి రమేష్ గౌడ్. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి. ఎంపిటిసి మోహన్ రెడ్డి. జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి. పడిగ నరసింహులు. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల జీవితాల్లో వెలుగులు

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినందుకు ఆదివారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్స్‌లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు కాంట్రాక్ట్ లెక్చరర్లతో వెట్టిచాకిరి చేయించారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమంలో ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేసిందన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో లెక్చరర్లు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇటీవల మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడంలో మంత్రి హరీష్ రావు పాత్ర మరువలేమన్నారు. రెగ్యులరైజ్‌కు ముందుగానే పే స్కెల్ ఇప్పించారని కొనియాడారు. గెజిటెడ్ హెూదా కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను లెక్చరర్లు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నిర్మించబడ్డ 40 డబల్ బెడ్ రూమ్‌లను ఆదివారం ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూంలను ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆదేశానుసారం అర్హులైన నిరుపేదలకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న మాటకు కట్టుబడి నిరుపేద కుటుంబాల్లో ఆనందం చూడాలనే కలను నెరవేర్చారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం దారుణమన్నారు. ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేష్ కుమార్, ఉప సర్పంచ్ గెల్లు రాజ్యం, ఎంపీటీసీ సురేష్, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిటిసి బాల్రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు సంగు స్వామి, రాజగోపాల్, లక్ష్మీ నర్సింలు, నాగరాజు, భాజా తిరుమల్, తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ బహిరంగ సభకు బయలుదేరిన ముదిరాజులు



నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులోని ప్రేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు మండల కేంద్రం నుంచి ముదిరాజ్ కులస్తులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజు కులస్తులు రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయన్నారు. పార్టీ పదవులలో నామినేట్ పదవులలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ పదవుల్లో అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రాష్ట్ర జిల్లా స్థాయిలో నియమించే కార్పొరేషన్ చైర్మన్ పదవులు ముదిరాజులకు అవకాశం కల్పించాలన్నారు. ముదిరాజుల సమస్యలను పరిష్కరించేందుకు హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌర సభను విజయవంతం చేసేందుకు తరలివెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు జాల పోచయ్య, గెరిగంటి బాబు, మాసుల రాజు, దేవుని సత్తయ్య, పంజాబాబు, జాల రవి, గెరిగంటి నర్సింలు, మాసుల నర్సింలు, తమ్మలి రమేష్ దండు ఎల్లం, గడీల నర్సింలు, జాల భాను ప్రసాద్, పంజా ఎల్లం, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో ఘరానా మోసం

- బీసీ బంధు, దళితబంధు పేరుతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదు
- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం.



నవతెలంగాణ - మెదక్

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తానంటున్న బీసీ బంధు, దళితబంధు ఉన్నోడికే ఇస్తున్నారు తప్ప నిరుపేదలకు అందడంలేదని సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం పేర్కొన్నారు. ఆదివారం మెదక్ ప్రజా సంఘాల కార్యాలయంలో మాట్లాడుతూ చాటలో తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లు అర కొర బంధుల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో జిల్లాలో ఇచ్చిన బీసీ బంధులో ఘరానా మోసం జరిగిందన్నారు. నిజమైన నిరుపేదలకు ఇవ్వకుండా ఆర్థికంగా బలంగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే బీసీ బంధు ఎవరికి ఇచ్చారో, దళితబంధు ఎవరిని ఎంపికచేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నర్సమ్మ, బస్వరాజు, కదారి నాగరాజు, సంతోష్, జగన్ ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం



నవతెలంగాణ- గజ్వేల్

ఓటు హక్కును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎనిమిదవ ఆదివారం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి ఆయన మాట్లాడుతూ నేడు భారతదేశం ప్రజాస్వామ్యం బద్ధంగా నడుస్తుందంటే దానికి బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు అని ప్రతి పేద వాడి నుంచి మొదలు కొంటే ఉన్నత స్థానాల వరకు ఒకటే ఓటు ఒకటే విలువ అని చెప్పిన బాబా సాహెబ్ అంబేద్కర్ తను చేసిన త్యాగమే ప్రజాస్వామ్యాన్ని ప్రజల చేత ఎన్నుకోబడ్డదన్నారు. ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికలకు ఓటు హక్కును ప్రజాస్వామ్యంగా నిబద్ధత కలిగినటువంటి వ్యక్తులుగా ఓటు హక్కును వినియోగించుకోవాలి చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 'నవ తెలంగాణ' సీనియర్ పాత్రికేయులు నాయిని యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి , మాల మహానాడు రాష్ట్ర నాయకులు రాష్ట్ర నిరుడి స్వామి , తిరుమలాపూర్ ఎంపీటీసీ బండారు దేవేందర్, సాహసం జిల్లా అధ్యక్షులు కొడకండ్ల నరసింహలు, మాల మహానాడు జిల్లా నాయకులు గలెంక శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సొంత ఇంటి నిర్మాణానికి మూడు లక్షల ఆర్థిక సహాయం గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఆదివారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత , కోమటి స్వర్ణలత, పేరుక భాగ్యరెడ్డి, దొడ్డి శ్రీనివాస్, భూక్య సరోజన, వల్లపు రాజు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, కాశబోయిన లలిత, బొల్లం శ్రీలత,కోఆప్షన్ సభ్యులు,కమిషనర్ రాజకుమార్ , ఆర్ ఐ కృష్ణ, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం కృషి

- జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

నవతెలంగాణ-చిన్నకోడూరు

మత్స్య కారుల జీవణ ప్రమాణాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్య రెడ్డిలు అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా వందశాతం రాయితీతో కూడిన చేప పిల్లలను ఆదివారం రంగనాయక సాగర్ జలాశయంలో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రంగనాయక సాగర్‌లో ప్రతి సంవత్సరం రూ. 21.64 లక్షలతో 80-100మిమీ సైజు గల చేప పిల్లలు 13 లక్షల ఇరవై వేలు, రూ.15.80 లక్షలతో రొయ్య పిల్లలు 6 లక్షల అరవై వేలు పిల్లల్ని వంద శాతం రాయితీతో విడుదల చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని 7 నీటి వనరుల్లో 57 లక్షల రొయ్య పిల్లలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 1637 చెరువులకు 4.27 కోట్లు చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 441 చెరువులులో 1.2 కోట్ల చేప పిల్లలు కలిపినట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం చెప పిల్లల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంతో నూతనంగా 93 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. సంఘాలలో సభ్యత్వం కలిగిన మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుతల వారిగా గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్‌లు కనకరాజు, సదానందం, ఎంపిపి ఉపాధ్యక్షుడు పాపయ్య, డిసిసిబి డైరెక్టర్ రామచంద్రం, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు వెంకటేషం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, ఎంపిటిసి ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ గౌతమి, ఫిషరీస్ అసిస్టెంట్ వంశీ, మత్స్యకారులు పాల్గొన్నారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని సీపీఐ (ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామంలో సీఐటీయూ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు రద్దు చేస్తున్నాయని, ఇది దుర్మార్గమని ఆయన తెలిపారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, నాయకులు ఆలేటి రాజయ్య, బూసరాజు బిక్షపతి, కత్తుల భూపాల్ రెడ్డి, పెద్ద ఊట్ల కమలాకర్ రెడ్డి ,చిటూ్యరి కిష్టయ్య ,నర్సింలు ,శ్రీనివాసు పాల్గొన్నారు

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వికలాంగులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపకుడు మేకల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేష్ డిమాండ్ చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 28వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో నాలుగు మండలాల వికలాంగులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆరోగ్యాలు సహకరించకున్నా డివిజన్ సాధనే లక్ష్యంగా దీక్షలో కూర్చున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డివిజన్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జేఏసీ నిర్వహించే పోరాటాలు, ఆందోళనలో పాలుపంచుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరగొండ మల్లేశం, చేర్యాల గౌరవ అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్, చుంచనకోట గ్రామ అధ్యక్షుడు దొడ్డి మల్లేశం, మెరుగు శ్రీను,అందె సాగర్, తుమ్మలపల్లి అనిల్ కుమార్, కడవేర్గు జంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు అంబేద్కర్ భవన్ ఏరియాలో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, మంచాల కొండయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధన కోసం 11న జరిగే బంద్‌కు సహకరించాలి

- చేర్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు జేఏసీ వినతి



నవతెలంగాణ-చేర్యాల

నాలుగు మండలాలతో కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 11న జరిగే బంద్‌కు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతూ జేఏసీ నాయకులు ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి బద్దిపడగ నరసింహారెడ్డి, కోశాధికారి జిన్నారపు రమేష్ లకు వినతిపత్రం పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల కోరికను వినిపిస్తూ 11న చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల బంద్ కు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా సహకరించి సంపూర్ణ బందులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీకో చైర్మన్ ఆగం రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్, బిజ్జ రాము, మిట్టపల్లి నారాయణ రెడ్డి, బండి సుదర్శన్,బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం



నవతెలంగాణ-గజ్వేల్

సమాజానికి సేవ చేయడంలో ముందు వరుసలో లయన్స్ క్లబ్ నిలుస్తుందని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గజ్వేల్‌లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాట్లాడుతూ సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యుల 4వ నెల సాధారణ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. లైన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులుగా నేతి శ్రీనివాస్ ఎన్నికై 4 నెలల కాలంలోనే దాదాపు 500 సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్,ఏ ఎం సీ డైరెక్టర్ సయ్యద్ మతీన్, ఎన్విరాన్మెంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి,రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ,రీజియన్ సెక్రటరీ సంజయ్ గుప్త, ఎల్లం రాజు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లిలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీ సతీమణి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పొట్లపల్లిలో శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ మాధవి, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సతీమణి డాక్టర్ సమిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , మార్కెట్ చైర్మన్ ఎడబోయిని రజిత తిరుపతి రెడ్డి, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మీ బిల్ నాయక్ , మండల టీఆర్ఎస్ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, రాచపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పోగుల సంతోష్, ఎస్సీ సెల్ నాయకులు రాచపల్లి శంకర్, నాంపల్లి శంకర్ పాల్గొన్నారు

గృహలక్ష్మితో పేదల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గృహలక్ష్మి పథకంతో పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని 3వార్డు కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. ఆదివారం వార్డుకు మంజూరైన గృహలక్ష్మి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలలు నిజం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు సొంతింటిలో ఉండాలనే సీఎం కేసీఆర్ ఆశయమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాదుళ్ల ఎల్లేషం, కుర్రె మహేందర్ రెడ్డి, శ్రీరాం మల్లేశం, గుండు మల్లేశం, కాటు కళ్యాణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హైమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మెన్



నవతెలంగాణ-మర్కుక్

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నేతృత్వంలో అగ్రగామిగా నిలిపారని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి గ్రామంలో ప్రధాన కూడలి పోచమ్మ దేవాలయం వద్ద ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.1.20 లతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ గడ్డం ప్రసాద్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో పట్టణాలకు దీటుగా పల్లెలు సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి ధనలక్ష్మి కృష్ణ, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,ఆత్మకమిటి డైరెక్టర్ జె.శ్రీనివాస్ యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,నాయకులు రాంచంద్రం, శ్రీశైలం, రాంసింగ్, విజయ్ సింగ్, రవి తదితరులున్నారు.

కుల సంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీక

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

కుల సంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలంలోని అనంతరావు పల్లి గ్రామములో రూ.20 లక్షలతో నిర్మాణం కానున్న బీసీ కమ్యూనిటీ భవన్‌కు పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధుతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘ ఆత్మ గౌరవ భవనాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తూ అన్ని వర్గాలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కుల సంఘాలలో నిరుపేదలకు సంఘ భవనాలు శుభ కార్యాలతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతాయన్నారు. ప్రతి కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని కమ్యూనిటీ హాల్‌లతో పాటు సంఘ భవనాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదన్నారు. గజ్వేల్ నియోజక వర్గాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి హరీశ్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు తీర్చిదిద్దరాని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోందని, ఇంత మంచి కార్యక్రమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చి మంచి మెజారిటీతో గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి మహేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, డైరెక్టర్లు రామస్వామి, రజినీకాంత్,బిసి సంఘం నాయకులు కొమురయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వామి, పార్టీ మల్లేశం, సుధాకర్, దళిత సంఘాల నాయకులు ఎగొండ స్వామి, కుల సంఘల నాయకులు పాల్గొన్నారు..

పండుగ పర్వదినాలకు బీఆర్ఎస్ సర్కార్ పెద్దపీట

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-వర్గల్

సీఎం కేసీఆర్ పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని, రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు . ఆదివారం తునికి మక్త గ్రామంలో సర్పంచ్ ఎల్కంటి సంతోష వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డితో కలిసితో కలిసి నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ప్రారంభం , బతుకమ్మ చీరలు పంపిణీ , గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేత , యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ పర్వదినాల సందర్భంగా పేదలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో బతుకమ్మ చీరలు, క్రిస్టియన్లకు బట్టలు , ముస్లింలకు బట్టలు, నిత్యాసర వస్తువులు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా రమేష్ గౌడ్ , జెడ్పిటిసి బాలు యాదవ్ , మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ కడపల బాల్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి , మండల పార్టీ మాజీ అధ్యక్షులు నాగరాజు , సర్పంచులు , ఎంపిటిసిలు , నేతలు షాదుల్లా గౌడ్ , ముత్తి రామచంద్రం , మధుసూదన్ రెడ్డి, శంకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, గణేష్ , సెక్రటరీ రాజు పాల్గొన్నారు

బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రానున్న ఎన్నికలలో బీసీ వ్యతిరేక రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని గజ్వేల్ మండలం బీసీ అధ్యక్షుడు వల్లపు నర్సింలు అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు సమావేశంలో బీసీ గణాంకాల గురించి వివరించారన్నారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా దేశ జనాభా గణన లో బిసి కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చారన్నారు. 2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ కులాల ఘనన చేపట్టడం ఆసద్యమని ప్రకటించడం దేశ ప్రధాని బీసీ వ్యతిరేకి అనడానికి నిదర్శనమన్నారు. 70 సంవత్సరాలుగా చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ శ్రేణులు పోరాడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల జనాభా సంఖ్యకు మించి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు 10 శాతం కల్పించడంతో విద్యా ఉద్యోగాలలో బీసీలు నష్టపోతున్నారన్నారు. ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో 95 మార్కులు వచ్చిన అగ్రవర్ణకులాలకు చెందిన అభ్యర్థులు ఉద్యోగం పొందాలని. 121 మార్కులు వచ్చిన వెనుకబడిన కులాలను చెందిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించబడ్డారన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేసే వారికే మా మద్దతు

- రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు



నవతెలంగాణ-సిద్దిపేట

రైతు పండించిన పంట సాగు ఖర్చులకు మూడు రెట్లు ఉండే విధంగా కనీసం మద్దతు ధరను నిర్ణయించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని, రైతుల సంక్షేమానికి కృషి చేసే వారికే మా మద్దతు ఉంటుందని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా రైతులను చైతన్య పరిచేందుకు తెలంగాణ రైతు రక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. పంటల బీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వం భరించాలన్నారు. రైతులకు మేలు చేసే పార్టీనే గెలిపించుకుందామని, రైతుల డిమాండ్లను తీర్చే విధంగా మేనిఫెస్టో రూపొందించిన పార్టీకి మద్దతు ఇస్తామని తెలిపారు. రైతన్న ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బ్రతుకులు అనే టైటిల్‌తో, ఆరు డిమాండ్‌లతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి, ఏవి రవీందర్ రెడ్డి, సామల రాజేశం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, లక్ష్మయ్య, చంద్రారెడ్డి, పాతూరి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ-నంగునూరు

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు నంగునూరు మండలం నుంచి ఆదివారం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ముదిరాజ్, మత్స్య సహకార సంఘం బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని పేర్కొన్నారు. ముదిరాజ్‌ల జనాభా ప్రాతిపదికన అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు కొండిల్ల రాజు,గౌరబోయిన స్వామి, జంగిటి శ్రీనివాస్, సత్తయ్య, నీల స్వామి, అయిలయ్య, చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుంటా

- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి





నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న కాలంలో జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో నివాసముంటున్న దూళిపిట్ట సర్పంచ్ దీపిక వేణుగోపాల్ రెడ్డిని కలిసేందుకు ఎమ్మెల్సీ తన కార్యకర్తలతో గజ్వేల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం రూపు రేఖలు మారడంతో అద్భుతంగా కనిపిస్తుందన్నారు. గజ్వేల్ పట్టణానికి రింగ్‌రోడ్ గుండెకాయగా ఉందని ఆయన పేర్కొన్నారు. రోడ్లు భవనాలు విశాలంగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఈ అవకాశం అందరికి దక్కదన్నారు. రెండుసార్లు విజయం సాధించి ముఖ్యమంత్రి బాధ్యత చేపట్టి మూడోసారి కూడా గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ప్రకటించడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. తన ఇంటికి వచ్చిన ఎమ్మెల్సీని దూల్మిట్ట సర్పంచ్ దీపిక వేణుగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం వల్ల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌ను గజ్వేల్ మండలం బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, జెడప్పీటీసీ మల్లేశం, యూత్ నాయకులు మోహన్ బాబు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్మిట్ట నాయకులు, మాజీ సర్పంచి రచ్చ లక్ష్మయ్య ఉప సర్పంచ్ లింగం పాల్గొన్నారు.

ఆశాల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

పొద్దున లేచినప్పటి నుంచి ప్రజలకు అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో 14 రోజులుగా చేస్తున్న ఆశాల సమ్మెకు బీజేపీ తొగుట మండల శాఖ పూర్తిగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పొద్దున లేచినప్పటి నుంచి ప్రజల కు అనేక సేవలందిస్తున్న ఆశాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం గ్రామంలో రోజు ఆశాలు అనేక సేవలు, శక్తికి మించిన పనులను చేయించుకుంటూ వారి సేవలను చేయిస్తున్నారు కానీ కనీస వేతనాలు వేతనాలు పెంచకుండా ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. దేశంలోనే ఆరోగ్య రంగంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందిని చెప్పుకుంటూ తిరుగుతున్న ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు ఆశాల న్యాయమైన డిమాండ్లను, వారి సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, నరసింహారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కళ్యాణ్ దాస్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సిద్దల రాజశేఖర్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెజగామా ఆంజనేయులు, రాజు, సత్యం, గోపాల్ రెడ్డి, మహేష్, బాలయ్య,శ్రీని వాస్, సాగర్, నరేందర్, బాలరాజు,ప్రవీణ్, మురళి, గణేష్ పాల్గొన్నారు.

మత సామరస్యానికీ ప్రతీక అయిన సిద్ధిపేటలో కులవిక్ష సిగ్గు చేటు

- ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

మత సామరస్యానికీ ప్రతీక ఐన సిద్దిపేటలో కులవిక్ష సిగ్గు చేటని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్ అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో దళిత ఐక్యవేదిక నాయకులు మాట్లాడారు. సిద్దిపేట హౌసింగ్ బోర్డు చైతన్యపురి కాలనీలోని హనుమాన్ దేవాలయం నిర్మాణానికి తొలి ఇటుక అందించిన బత్తుల చంద్రం అనే దళితుని పేరును ఆలయ బోర్డు నుంచి తొలగించడం సరికాదన్నారు. అంతేకాకుండా ఆలయం తాళాలు మొదటి నుంచి చంద్రం వద్ది ఉండేవని, వీటిని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులతో కూడిన కమిటీని వేసి, ఆలయం నుంచి చంద్రంను పూర్తిగా తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సిద్దిపేట ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, దీనిపై పంచనామా కూడా నిర్వహించారని తెలిపారు. ఈ విషయంపై త్వరగా విచారణ జరిపి తమకు న్యాయం జరిపించాలని, లేనిపక్షంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదన్నారు. ఈ సమావేశంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు జగన్, ప్రసాద్, చంద్రం, మహేందర్, మధు, లక్ష్మణ్, సందిప్,రాజు, మహేష్, రాజు, వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ



నవతెలంగాణ-చేర్యాల

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని ఆదివారం బాధితునికి చేర్యాల ఎస్ఐ యు.భాస్కర్ రెడ్డి అప్పగించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన గంద్ర సృజన్ తన స్యాంసంగ్ మొబైల్ ఫోన్‌ను గత నెల 14 న పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి చేర్యాల పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.

దాతల సహకారంతో నిరుపేద వధువు వివాహం



నవతెలంగాణ-దౌల్తాబాద్

పూట పూటకు రెక్కల కష్టం చేసుకుంటూ బతుకులు వెళ్ళతీస్తున్న దీనస్థితిలో కూతురు వివాహం చేయలేని కడుపేదరికంతో కొట్టుమిట్టాడుతూ తమ కూతురు వివాహనికి సహకారం అందించాలని ఎస్ఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా దాతల సహకారంతో యువతి వివాహం చేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో దాతల సహకారంతో నిరుపేద యువతి వివాహం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొమ్మాట గ్రామానికి చెందిన దూదేకుల హమీద్ పేదరికంతో పొట్టకూటికోసం కోసం చిన్న పంక్చర్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. హమీద్ కిడ్నీ సమస్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కూతురు వివాహం చేయడం తలకు మించిన భారంగా ఉందని నాలుగు రోజుల క్రితం తన కూతురు వివాహనికి మీరే పెద్ద ఎత్తున సహకారం అందించాలని యువతీ తల్లిదండ్రులు ఎస్ఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించడం జరిగిందని, వెంటనే స్పందించి హమీద్ కూతురు సానియా బేగం వివాహం చేసే బాధ్యత తీసుకొని కొంతమంది దాతల సహకారంతో యువతి వివాహం చేయడం జరిగిందన్నారు. యువతి వివాహానికి 1992-93 పదవ తరగతి రాయపోల్ బ్యాచ్, నింగి నేల మేము సైతం ఆర్గనైజేషన్ సహకారంతో ఓయూ జెఏసి చైర్మన్, ప్రజా కళాకారులు దరువు అంజన్న 41 వేల రూపాయలు, గజ్వేల్ ఏఎంసీ డైరెక్టర్ మతిన్ బెడ్ మంచం, ఫర్నిచర్, దుబ్బాక నియోజకవర్గం కో ఆప్షన్ సభ్యులు రూ.15 వేలు,1.5 క్వింటాళ్ల బియ్యం, ఆర్టీసీ కండక్టర్ జయేందర్ రెడ్డి రూ.5 వేలు, గజ్వేల్ సదర్ యూసుఫ్ రూ.5 వేలు, మంకిడి నాగరాజు, నవీన్ టేబుల్ ఫ్యాన్, పంజాల వెంకట్ గౌడ్, ఉమర్, మరి కొంతమంది ప్రజాప్రతినిధులు, దాతల ఆర్థిక సహాయంతో సానియా వివాహం చేయడం జరిగిందన్నారు. మేము సంప్రదించగానే నిరుపేద యువత వివాహనికి సహకారం అందించిన మానవతావాదులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట కోఆప్షన్ సభ్యులు ఖాలీమొద్దీన్, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, మిరుదొడ్డి కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమద్, దౌల్తాబాద్ కో ఆప్షన్ సభ్యులు హైమద్, మంకిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకు తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 09 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఎరుకల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ- సిద్దిపేట రూరల్

ఎరుకల కులస్తుల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్వీ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్ అన్నారు. ఎరుకల సాధికారత పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావురుకుల గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఎరుకల కులస్తులను పట్టించుకోలేదని, చిన్న చూపు చూసిందిని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎరుకల కుల అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ డైరెక్టర్ బండి స్వామి, మాజీ వార్డ్ మెంబర్ రామచంద్రం, బండి బిక్షపతి, బండి శ్రీనివాస్, బండి కనకయ్య, బండి మహేష్, మనం యాదగిరి, నిమ్మ రాజ్ కుమార్, వనం మహేష్, వెంకటేష్, రజిని, దేవయ్య, పరుశరాములు, కనకయ్య, శివ కుమార్, మల్లేశం, కర్ణాకర్, రమేష్, సత్తయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మర్మముల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



నవతెలంగాణ -మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి ఉపాధి హామీ చట్టం నుంచి రూ.13 లక్షలు, డి.ఎం.ఎఫ్.టి నిధుల నుంచి రూ.10 లక్షలు, మొత్తం రూ.23 లక్షలతో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించినట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలు ఎంతో సహకరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేశం, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ మట్టి దందా

- ఉదయం పూట మట్టి రవాణా చేస్తున్న వ్యాపారులు
- కూచారంలో అడ్డు అదుపు లేని మట్టి వ్యాపారం అక్రమ మట్టి దందాలు
- అడ్డుకునే అధికారులే లేరా





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో అక్రమ మట్టి దందా యథేచ్చగా కొనసాగుతుంది. మట్టి దందాను అడ్డుకునే అధికారులు లేని పరిస్థితి నెలకొనడంతో అక్రమ మట్టి వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రతిరోజు ఉదయం నుంచి మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మట్టి వ్యాపారం కొనసాగుతుండడంతో పెద్ద ఎత్తున గనులను తలపిస్తున్నాయి. ప్రతినిత్యం పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా అక్రమం మట్టి వ్యాపారులు దందాను కొనసాగిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ఒకవైపు పరిశ్రమల ఏర్పాటు దాంతోపాటు ప్రైవేటు వెంచర్లు ఫాంహౌస్ లాంటి నిర్మాణాలు చేపడుతుండడంతో అక్రమమట్టి వ్యాపారులకు చేతినిండా పని దొరుకుతున్న పరిస్థితి నెలకొంది. మండలంలో ఒకవైపు పెద్ద ఎత్తున అక్రమ మట్టి వ్యాపారం నడుస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించలేని పరిస్థితి ఉంది. గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించకపోవడంతో ప్రజలు విసుగు చెందుతున్నారు. అధికారులు స్పందించకపోవడంతో ఇంకా ఎవరికి చెప్పాలంటూ ప్రజలు వాపోవడం తప్ప ఏం చేయలేని పరిస్థితి దాపురించినట్లు వారు తెలుపుతున్నారు.

అక్రమ మట్టి వ్యాపారాన్ని ఆపేదెవరు

గత కొన్ని రోజులుగా మండలంలో అక్రమ మట్టి దండా కొనసాగుతున్నప్పటికీ అధికారులు కూడా స్పందించకపోవ డం విడ్డూరం. ఇప్పటివరకు అక్రమ మట్టి వ్యాపారంపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదాన్ని మోపే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాన పోతలేరు. ఏమైనా అంటే తమ వద్ద గ్రామస్థాయిలో వీఆర్ఏలు, వీఆర్వోలు లేరని తమకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో తాము ఏం చేయలేమని అక్రమ మట్టి దందా గురించి తాము పట్టించు కోలేమని బాహటంగానే తెలియజేస్తున్నారు. మరోవైపు పోలీస్ అధికారులైనా పట్టించుకుంటారేమోనంటే వారు కూ డా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలాగైతే అక్రమ మట్టి వ్యాపారాన్ని అడ్డుకునే అధికారులే లేరా అంటూ ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి వ్యాపారంపై అధికారులు స్పందించి మట్టి దందాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముదిరాజ్ సభకు భారీగా తరలిన శ్రేణులు



నవతెలంగాణ-కొముురవెల్లి

సికింద్రాబాద్‌లో నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తేలు ఇస్తారీ, మండల అధ్యక్షులు గొల్లపల్లి కిష్టయ్యల ఆధ్వర్యంలో మండలంలోని అయినా పూర్, కొమరవెల్లి, పోసాన్‌పల్లి, తపాస్‌పల్లి, గురువన్న పేట, గౌరాయపల్లి, రామ్ సాగర్, కిష్టంపేట గ్రామాల ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో, సార్ల కిష్టయ్య , మేడికుంట శ్రీనివాస్, డి మల్లయ్య, రమేష్, మల్లం బాలయ్య, దండు నర్సింలు, తేలు పెద్దులు, తేలు బాలయ్య, వుల్లంపల్లి సాయిలు, మల్లం కిష్టయ్య, చింతల కనకయ్య, దండు బాలచందర్, మెతుకు మైపాల్, కుక్కల సత్తయ్య ,మెతుకు రాజు, మల్లం నర్సింలు, అన్నబోయిన నర్సింలు, చింతల పరుశరాములు, పాశం చంద్రయ్య.



నవతెలంగాణ -దుబ్బాక రూరల్

ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన పార్టీల్లో సీట్లు కేటాయించాలని తాళ్లపల్లి గ్రామ ముదిరాజు సంఘం నాయకులు అన్నారు. హైద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్లో తలపెట్టిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు అక్బర్ పేట్ భూంపల్లి మండలం తాళ్ళపల్లి గ్రామానికి చెందిన ముదిరాజులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సభల్లో ముదిరాజులకు తగిన స్థానం కల్పించాలన్నారు. లేని పక్షంలో స్వతంత్రంగా ఎన్నికల బరిలో దిగి ముదిరాజుల సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి గ్రామ ముదిరాజు సంఘం నాయకులు గోపరి నాగరాజు, గోపరి నరసింహులు, వేల్పుల యేసు, వేల్పుల మల్లేశం, వేల్పుల హనుమంతు, గోపరి రమేష్, వేల్పుల అంజయ్య, పెద్దల ఆంజనేయులు, వేల్పుల ఎల్లం, దొంగల దుబ్బయ్య, గోపరి యాదగిరి, అరిగే కృష్ణ ఉన్నారు



వతెలంగాణ-తొగుట

సికింద్రాబాద్‌లో తలపెట్టిన ముదిరాజ్‌లు బహిరంగ సభకు తొగుట మండలంలోని ముదిరాజ్‌లు భారీగా తరలి వెళ్లారు. ముదిరాజ్‌లకు రూ.5 వేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు మాకు టిక్కెట్లు కేటాయించాలని కోరారు. ముదిరాజ్‌లకి నామినేట్ పోస్ట్ ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల లో కూడా మా జనాభా ప్రకారం అవకాశం కల్పించాలని అన్నారు. జీఓ 98 ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికీ స్కిల్ టెస్ట్ లేకుండా మత్య శాఖలో సభ్యత్వాలు కల్పించాలని సూచించారు.

నవతెలంగాణ -బెజ్జంకి



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ముదిరాజ్ గర్జన సభకు ఆదివారం మండలంలోని అయా గ్రామాల నాయకులు తరలి వెళ్లారు. జిల్లా ముదిరాజ్ యువత జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజు ముదిరాజ్, రావుల కనకయ్య,రావుల మహేష్, బర్ల రాజు, ప్రశాంత్ తరలివేళ్లారు.

దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి

- దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టుల డిమాండ్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అర్హులైన దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలని దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో నియోజకవర్గ స్థాయి దళిత జర్నలిస్టులు సమావేశమై మీడియాతో మాట్లాడారు. గత నాలుగు నెలలుగా దుబ్బాక నియోజకవర్గంలో దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇస్తామని చెప్పి తీరా సమయానికి ఎన్నికల తర్వాత ఇస్తామని పాలకులు సమయాన్ని దాటవేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే జిల్లాలో అన్ని నియోజకవర్గాల దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇచ్చేందుకు పేర్లు నమోదు చేసుకున్నారని దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం ఇప్పుడు ఇచ్చే యోచనలో లేరని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నిత్యం వార్తలు రాసే జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న దళిత బంధులో అవకాశం ఇవ్వాలని పాలకులను కోరితే పార్టీ కార్యకర్తలు అలిగేషన్ చేస్తారని, ఎన్నికల ముందు ఇస్తే ఇబ్బంది అయితదని చెప్పుకొస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ని అనేక సార్లు కలిసి దళిత జర్నలిస్టుల పేర్ల లిస్టు ఇవ్వడం జరిగిందన్నారు. ఎప్పుడు అడిగినా ఇస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు మాట మార్చడంపై దళిత జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. ఇప్పుడా అప్పుడా ఎన్నికల కోడ్ వడుతుందన్న నేపథ్యంలో నాయకులు తప్పించుకోవడానికే ఇంతకాలం నమ్మించారని ఆరోపించారు. ఇక మాకు దళిత బంధు ఇచ్చిన సరె ఇవ్వకపోయిన సరె దళిత జర్నలిస్టులందరం ఏకమై వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఇప్పటికైనా నాయకులు ఆలోచించి నియోజకవర్గంలో అర్హులైన దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలని లేని యెడల మా సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బాలనర్సయ్య, పుట్ట రాజు, ఎల్లం, మహేష్, కుంబాల రవి, అస్క రాజు తదితరులు ఉన్నారు.

తంగళ్ళపల్లి కిష్టమ్మగుట్టపై కొత్తరాతి యుగపు ఆనవాళ్లు

- పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులోని కిష్టమ్మగుట్టపై కొత్త రాతియుగపు ఆనవాళ్లు వెలుగు చూసాయని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. ఆదివారం గొట్లమిట్ట గ్రామానికి చెందిన చింతలపల్లి రవీందర్‌రెడ్డి గ్రామంలోని కాకతీయ కాలపు శిధిల శివాలయాన్ని పునరుద్ధరణ చేపట్టడానికి ఆహ్వానించగా తంగళ్ళపల్లి గుట్టపై జరిపిన అన్వేషణలో ఆదిమానవుని ఆనవాళ్లు కనిపించాయన్నారు.తంగళ్ళపల్లి నుండి కోహెడ మార్గంలోని కిష్టమ్మగుట్టపై గల వేణుగోపాల స్వామి ఆలయ మార్గంలో కుడివైపు గల రాతి పరుపుపై మూడు చోట్ల క్రీ.పూర్వం 4 వేల సంవత్సరాల క్రితం ఆనాటి మానవులు రాతి గొడ్డళ్లను పదును పెట్టుకున్నప్పుడు ఏర్పడిన గుంతలు ఉన్నాయని, అవి 15 నుంచి 30 సెంటీమీటర్ల పొడవు, 3 నుంచి 6 సెంటీమీటర్ల వెడల్పు, 2 నుంచి 3 సెంటీమీటర్ల లోతు ఉన్నాయని తెలిపారు. పరిసరాల్లోని రాతి ఆవాసాలు, నీటి వనరులు ఆనాటి మానవులు కిష్టమ్మగుట్టపై తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి సహకరించాయన్నారు. ఇప్పటికి 6 వేల సంవత్సరాల నాటి ఆనవాళ్లను కాపాడుకొని, భవిష్యత్ తరాలకు అందించాలని గ్రామస్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయనవెంట వట్టిపల్లి లింగారెడ్డి, బొలుమల్ల ఎల్లయ్య, మీసాల రాజయ్య, శిల్పి షేక్ రబ్బాని, ననువాల ప్రతాపరెడ్డి ఉన్నారు.

గృహలక్ష్మి హామీ పత్రాల పంపిణీ



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిదిలోని అలిరాజపేట తదితర గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న గృహలక్ష్మి హామీ పత్రాలను సర్పంచ్ లక్ష్మీ చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపిటిసి రమ్యరవి బీఆర్ఎస్ నాయకులు వార్డ్ సభ్యులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలపరిశీలన



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కూర్మ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుకై జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికి సంఘం నాయకులు స్థలాన్ని పరిశీలించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సంఘం నాయకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లన్న సాగర్‌లో చేప పిల్లలు విడుదల

నవతెలంగాణ-తొగుట : మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం మండలంలోని మల్లన్న సాగర్‌లో పర్యటించనున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ లో 27 లక్షల చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంను ఎంపీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, గ్రామ పార్టీ, బూత్ కమిటి, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా విభాగం ప్రతి నిధులు, గులాబీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొముురవెల్లిలో శిలాయుగం ఆది మానవులు

- డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి



నవతెలంగాణ-కొముురవెల్లి

కొముురవెల్లి గుట్ట గతంలో మధ్య శిలాయుగంకు చెందిన ఆది మానవుల ఆవాస ప్రాంతమని ఈ ప్రాంతంలో పరిశోధన చేసిన ప్రముఖ చరిత్ర పరిశోధకుడు , డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. గుట్టకు తూర్పు వైపు మెత్తని మట్టి ఉన్న పొలం, చెల్క భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎరుపు రంగుల్లో ఉన్న సూక్ష్మ రాతి పనిముట్లు లభించాయి. ఇక్కడ లభించిన రాతి పనిముట్ల అంచులు రంపపు పళ్ళ వలే ఉండి, జంతు కళేబరాలను చీల్చ డానికి అనువుగా ఉన్నాయి. వీటితో పాటు అనేక సంఖ్యలో పెచ్చు రాతి పనిముట్లు లభ్యమయ్యాయి. పెద్ద రాయిని చేతిలో ఇమిడేంత సైజులో తొలిచి, ఒకచేత ముడి రాయిని పట్టుకొని మరో రాయితో బలంగా కావలసిన రీతిలో తొలుస్తారు . ఈ క్రమంలో ఊడిపోయిన పెచ్చు రాళ్ళను కూడా పనిముట్లుగా ఉపయోగించుకున్నారు. ఈ దశను మధ్య శిలాయుగం అంటారు. కొండ గుహల్లో జీవించిన మానవులు కొండ దిగి తూర్పు వైపు ఆవాసాలు ఏర్పరచుకున్నారు. అందుకు సాక్ష్యంగా ఎరువు, నలుపు, బూడిద రంగులో ఉన్న కుండ పెంకులు చిట్టెపు రాళ్ల లభించాయి. చక్రంపై తయారు చేసి, కాల్చిన నాణ్యమైన కుండలపై వలయాలు, డిజైన్లు ఉన్నాయి. ఈ చారిత్రక ఆధారాలను పరిశోధకుడు ఆలయ అధికారులకు అందజేశారు. అనంతర కాలంలో కొముురవెల్లి గుట్టపై 9 లేదా 10వ శతాబ్దంలో జైన సన్యాసులు ధ్యానం చేసుకున్నారు. హనుమాన్ గుడి ముందు మెట్లెక్కే మార్గంలో కుడివైపు పన్నెండు అడుగుల ఎత్తులో ఒక శిలకు సుపార్శ్వనాథ శిల్పం చెక్కి ఉంది. వెనుక నుండి ఐదు పడగల సర్పం మెలికలు తిరుగుతూ పైకి లేచి గొడుగు పట్టింది. ఈ 13వ శతాబ్దంనాటికి కాకతీయుల కాలంలో గుట్టపై గుహలో పుట్ట మన్నుతో చేసిన గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మతో సహా మల్లన్న విగ్రహాలు చోటు చేసుకున్నాయి. గర్భ గుడిలో శిలకే చెక్కిన వినాయకుడు, అగస్త్యమహర్షి సంగన్న ఉన్నారు.అంతరాలయంలో ఎదురుగా శిల్ప కళ ఉట్టిపడే విధంగా ఉన్న భైరవ శిల్పం, మరొక శిల్పం శిలకు పై భాగంలో ఉంది. సమీపంలో ఉన్న మరో గుట్ట దిగువన అనేక సంఖ్యలో బృహద్ శిలా యుగం నాటి స్మశాన వాటిక ఉంది. ఇందులో అనేక సంఖ్యలో రాక్షస గూళ్ళు ఉన్నాయి. వీటిలో అనేకం తొలగించబడినాయి. పురావస్తు శాఖ పరిశోధన చేస్తే విలువైన చరిత్ర వెలుగులోకి వస్తుంది. కొముురవెల్లిలో కురుమల ప్రధాన దైవంగా ఉన్న మల్లన్నను ప్రతిరోజూ అనేక సంఖ్యలో భక్తులు, పర్యాటకులు సందర్శిస్తారు. జాతర సమయంలో లక్షలాది మందితో కిట కిటలాడుతుంది. అందుకే కురుమల జీవనంలోని వస్తు సంపదను ప్రదర్శించేల మ్యూజియం నిర్మించాలి. పాలక వర్గం ఈ దిశగా అడుగులు వేయాలని పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

మేరా మట్టి... మేరా దేశ్..

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వీభిషన్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన మేరా మట్టి, మేరా దేశ్ గొప్ప విషయం అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వీభిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపూర్ మాదన నంద శారదపీఠంలో కలశం పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని పిలుపు మేరకు మేరా మట్టి..మేరా దేశ్...అనే కార్యక్రమాన్ని భారత సంస్కృత శాఖ, కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు కలశం పూజ ఘనంగా నిర్వహించామన్నారు. దేశం కోసం పనిచేసి అమరులైన వారి జ్ఞాపకార్థం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమృత వారోత్సవాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మట్టి సేకరించామన్నారు.సేకరించి మట్టిని ఢిల్లీకి పంపించి అక్కడ ఏర్పాటుచేసిన అమృత వాటిక సిటీలో స్వాతంత్ర సమరయోధులకు గుర్తుగా స్మారక చిహ్నంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్వతంత్ర సమర యోధుల స్మారకం నిర్మాణానికి ఇట్టి మహోత్కర కార్యక్రమానికి దేశ ప్రజలను భాగస్వాములుగా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట ఉపసర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, నరసింహారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కళ్యాణ్ దాస్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సిద్దల రాజశేఖర్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెజగామా ఆంజనేయులు, రాజు, సత్యం, గోపాల్‌రెడ్డి, మహేష్, బాలయ్య, శ్రీని వాస్, సాగర్, నరేందర్, బాలరాజు, ప్రవీణ్,మురళి, గణేష్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-తొగుట : నేడు మల్లన్న సాగర్‌లో దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేనీ రఘునందన్ రావు చేతుల మీదుగా ముదిరాజ్ కుటుంబ సభ్యులకు చేప పిల్లలు పంపిణీ చేయనున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం తెలిపారు. కావున మండల ముదిరాజ్ కుటుంబ సభ్యులు, ముంపు గ్రామాల ముదిరాజ్ కుటుంబ సభ్యులు, తుక్కాపూర్ పాలకవర్గం, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయలని కోరారు.

ముదిరాజ్ సభకు తరలి వెళ్లిన నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే ముదిరాజ్ మహాసభ బహిరంగ సభకు.మద్దూరు మండలంలో అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్ సంఘం సభ్యులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ, జనాభాలో అధిక శాతం ముదిరాజులు ఉన్నప్పటికీ ఉద్యోగపరంగాని, రాజకీయపరంగాని, ఆర్థిక పరంగాని వెనుకకు నెట్టివేయబడిన కులంగా మిగిలిపోయిందని వారు తెలిపారు. జనాభా ప్రతిపదికన 52 లక్షల పైచిలుక ఉన్న ముదిరాజులు బిసి.డి. నుండి బీసీ.ఎ.లోకి మార్చాలంటూ వారు డిమాండ్ చేశారు, 119 నియోజవర్గంలో ముదిరాజుల ఓట్లతో గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క టికెట్ కూడా ముదిరాజులకు ఇవ్వకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుల హక్కుల కోసం పోరాటం చేయడానికి సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన కనక చంద్రం, యామ శ్రీకాంత్, పైసా బాలకృష్ణ, బోయిని కనకయ్య, నిరటి మహేందర్, ఎంఢ్ల చంద్రమౌళి, పుప్పాల కనకరాజు, లద్దునూర్ ఉపేందర్, గూల్ల రాజు ,తదితరులు పాల్గొన్నారు

ఐఆర్‌ను పునఃపరిశీలించాలి

నవతెలంగాణ-సిద్ధిపేట : రాష్ట్ర ప్రభుత్వం తమ పెన్షనర్లకు, ఉద్యోగులకు ప్రకటించిన పి.ఆర్.సి.ని స్వాగతిస్తున్నప్పటికి, మధ్యంతర భృతి (ఐఆర్) కేవలం 5 శాతం అతి తక్కువగా ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అతి ముఖ్యమైన ఇ.య చ్.యస్ పథకం అమలుకు సంబంధించిన విషయం, పెండింగ్‌లోనున్న మూడు విడతల కరువు భృతి ప్రకటించక పోవడం పట్ల తమ బాధను, అసంతృప్తిని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ విషయాలను పునఃపరిశీలించి, కనీసం పది శాతం ఐ.ఆర్. ప్రకటిస్తూ, మిగతా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలనీ కోరారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

- దుబ్బాకలో 14వ రోజుకు చేరుకున్న ఆశ వర్కర్ల సమ్మె
- మద్దతు తెలిపిన సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు జి. భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక లో ఆశ వర్కర్ల సమ్మె 14 రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు జి.భాస్కర్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశ వర్కర్ల సమ్మె సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఆశలకు అత్యధిక పారితోషికాలు చెల్లిస్తున్నామనే అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి మాత్రమే అత్యధిక వేతనాలు తీసుకుంటున్నారు. కానీ ఆశా వర్కర్లకు కాదని గుర్తు చేశారు. వెంటనే ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000లు, పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రమాద భీమాతో పాటు హెల్త్ కార్డును అందించి ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశలతో అదనపు పనులు చేయిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కారం చేయడంతో పాటు పని భారాన్ని తగ్గించాలని కోరారు. చలో హైదరాబాద్ అక్టోబర్ 9న కమిషనర్ ఆఫీస్ ముందు చేపట్టనున్న ధర్నాకు ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, శ్యామల, మంజుల, శారద, అనిత, బాబాయ్, మనెమ్మ, చంద్రకళ, నాగరాణి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి మంజూరి పత్రాల పంపిణీ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామ రైతువేదికలో ఆదివారం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వంత ఇంటిని నిర్మించ ఎకునేందుకు ఇదోక అవకాశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. మండలంలోని 294 మంది లబ్దిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వార రూ.3 లక్షలు అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, ఎంపీటీసీలు కోనే శేఖర్, కొడముంజ మల్లవ్వ రాజు, పూల విజయ బాలయ్య, తూటి సుజాత బాపురెడ్డి, సుతారి కళ్యాణి కనకయ్య, సర్పంచ్‌లు లావుడ్య సరోజన దెవేందర్, ఎడబోయిన సత్తయ్య, తాళ్లపల్లి రవీందర్, తైదల రవీందర్, గ్రామపంచాయితి కార్యదర్శి నిహారిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూరెల్లలో బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-కోహెడ : మండలంలోని కూరెళ్ళ గ్రామపంచాయితీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను ఆదివారం సర్పంచ్ గాజుల రమేష్ చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఉన్న బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతియేడు ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి బాల్‌రెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య, వార్డు సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, బండారి నరేష్, చిట్యాల లక్ష్మీశంకర్, ఇట్టవేణి రేణుక, కొముురయ్య, ఈగ మల్లయ్య, సంపంగి రామచంద్రం, కొనవేని మంజులరాజు, బండారి స్రవంతి రమేష్, ఆశ కార్యకర్తలు వసంత, జ్యోతి, సీఏలు రేణుక, మౌనిక, మహిళాసంఘం అధ్యక్షులు అనూష, మేఘన, కవిత, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుకు ఈకేవైసీ చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామ శివారు బంజారాలో ఉచితంగా ఆరోగ్యశ్రీ ఈ కేవైసీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ కార్డుకు ఈ కేవైసీ చేసుకోవాలని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరగిరి స్రవంతి పర్శరాములు గౌడ్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, ఉప సర్పంచ్ నిమ్మల కర్ణాకర్, మద్దూరు బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్ తదితరులు పాల్గొన్నారు.